www.nagaranijam.com
PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం జిల్లా అనుబంధం

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

| Volume : 13 | Issue : 351 | Rangareddy | Editor : Yela Purushotham | 10 Tuesday,March,2026 | Pages : 4+ | Price : 3/- |
|---|---|---|---|---|---|---|

# ఉత్తమ మహిళావ్యాపారవేత్తగా 'కూరపాటి మంజుల ఎంపిక

**తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ మరియు మాక్షా గ్లోబల్ ఫౌండేషన్ చే 'గోల్డన్ నంది అవార్డు బహుకరణ**




ఖమ్మం: (నగర నిజం బ్యూరో )మార్చి 9,ఖమ్మంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భాష సంస్కృతిక శాఖ మరియు మాక్షా గ్లోబల్ ఫౌండేషన్ ,ఎం జి ఎఫ్ టి వి చే ఖమ్మం నగరానికి చెందిన వ్యాపార వేత్త కూరపాటి మంజుల గోల్డన్ నంది అవార్డుకు ఎంపికయ్యారు.ఈమేరకు ఆదివారం హైద్రాబాద్ లో తెలుగుయూనివర్శిటి లోని సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఈ అవార్డును ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు,ఎమెల్సి,నటుడు అద్దంకి దయాకర్ చేతుల మీదుగా అందజేశారు. గోల్డన్ నందితో కూడిన జ్ఞాపిక,ప్రశంస పత్రాన్ని అందజేశారు. కొన్ని దశబ్ధాలుగా పెట్రో వ్యాపార రంగంలో రాణించడంతోపాటు స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలనునిర్వహిస్తున్నందుకు ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఖమ్మం నగరంలో మహిళా ఎంట్రప్రెజర్ గా గత రెండు దశబ్దాలుగా ఆమె పెట్రోల్ బంక్ ను నడిపిస్తున్నాను. పురుషులు నిర్వహించే వ్యాపారంలో ఖమ్మం జిల్లాలో తొలిసారిగా ఐ వో సి డీలర్ షిపు తీసుకొని ఖమ్మం నగరంలో బొనకల్ రోడ్డులో విజయవంతంగా పెట్రోల్ బంక్ ను నడిపిస్తున్నారు.ఆమె భర్త (డా.కూరపాటి వెంకటేశ్వర్లు) డాక్టర్ కావడంతో ఆయన ఆసుపత్రికే పరిమితం కావడంతో ఆమె మేనేజర్ లేకుండానే వ్యాపార లావాదావేవిలను స్వయంగా అని తానే నిర్వర్తిస్తూ మరో 15మందికి ఉపాధి కల్పిస్తున్నారు.ప్రస్తుతం ఖమ్మం జిల్లా పెట్రోల్ డీలర్స్ అసోసియేషన్ కు ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు.2001 మున్సిపల్ ఎన్నికల్లో ఖమ్మం మున్సిపల్ చైర్మన్ గా అప్పటి టిడిపి పార్టీ తరుపున పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో అపజయం పొందారు.ఆ తరువాతనే ఆమె వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి విజయవంతంగా రాణిస్తున్నారు.కోవిడ్ సమయంలో ఎంతో మంది బాదితులకు నిత్యవసర సరుకులను అందజేసి సహాయపడ్డారు. ప్రతి ఏటా తమ పెట్రోల్ బంక్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తు వస్తున్నారు. పెట్రోడీలర్స్ అసోసియేషన్ తరుపున కూడా అనేక స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.ఖమ్మం నగరంలో మున్నేరు వరదల సమయంలో వరద బాదితులకు బ్లాంకెట్లను పెద్ద ఎత్తున్న పంపిణి చేశారు.వ్రద్దాశ్రమంలో అనాదలకు అవసరం అయ్యే దుప్పట్లను,టవళ్ళను ,ప్లేట్లను కూడా పంపిణి చేశారు.ఐ ఎం ఏ, ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ ఇతర స్వచ్ఛంధ సంస్థలు నిర్వహించే అనేక కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయ్యారు.మహిళలకు సంబంధించి జాగ్రతం చేసే పలు కార్యక్రమాల్లో పాలు పంచుకున్నాను పెట్రోల్ ను పొదుపుగా వాడకం పై అవగాహన కార్య క్రమాలను కూడా నిర్వహించారు.తనను ఈ అవార్డుకు ఎంపిక చేసిన జ్యూరీకి మరియు తెలంగాణ భాష సంస్కృతిక శాఖ మరియు మాక్షా గ్లోబల్ ఫౌండేషన్ ,ఎం జి ఎఫ్ టి వి యజమాన్యాన్నికి కూరపాటి మంజుల ప్రత్యేక క్రతజ్ఞతలు తెలిపారు.

# సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర వెలకట్టలేనిది

**వేల్పుల విజేత, ఐసీడీసిఎస్ అధికారిణి**

**జర్నలిజం రంగంలో మహిళలు ధైర్యంగా ముందుకు రావాలి**

**టి. సంతోష్ చక్రవర్తి, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు**

**గృహిణులే ఇంటిని నడిపించే శక్తులు**

**అంతోటి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ (హెచ్-2843) అధ్యక్షుడు**




ఖమ్మం,(నగర నిజం బ్యూరో) మార్చి 09:ఖమ్మం నగరంలోని ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజేఎఫ్--హెచ్ 2843) మరియు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సమాజం లోని వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మహిళా మూర్తులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఐసీడీసిఎస్ అధికారిణి వేల్పుల విజేత మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర వెలకట్టలేనిదని పేర్కొన్నారు. కుటుంబ బాధ్యతలతో పాటు వృత్తి జీవితంలో కూడా మహిళలు ముందంజలో నిలవడం సమాజానికి ఆదర్శమని అన్నారు. సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలంటే పురుషుల కోసం సహకార ఎంతో అవసరమని అన్నారు.నా భర్త సహకారమే నా ఈ విజయ రహస్యం తన వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ నేను ఈరోజు ఈ స్థాయిలో నిలబడి మీ ముందు మాట్లాడుతున్నాను, అంటే దానికి నా భర్త అందించిన పూర్తి సహకారమే నా విజయానికి కారణమని విజేత భావోద్వేగంగా పేర్కొన్నారు. ప్రతి మహిళ తన లక్ష్యాలను చేరుకోవాలంటే భర్తతో వెన్నుదన్నుగా నిలిస్తే వారు అద్భుతాలు సృష్టిస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఓబీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ హారిక నాయుడు మాట్లాడుతూ మహిళా సాధికారత మాటల్లోనే కాకుండా కార్యరూపంలో కనిపించాలన్నారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న జర్నలిస్టుల సేవలను కొనియాడుతూ, క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న సవాళ్లను గుర్తు చేశారు. జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్ లు మాట్లాడుతూ జర్నలిజం రంగంలో మహిళా విలేకరులు ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గౌరవరపు జగదీష్ ,తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారిణి రమాదేవి, న్యాయవాది శృతి, ఏఎస్ఐ పి లక్ష్మి,విలేకరి నవజీవన ప్రియ, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్రావు, ప్రెస్ క్లబ్ కోశాధికారి భద్రయ్య, జిల్లెల మహేష్, యాంకర్ నాయిని స్వాతి, యాంకర్ హర్షిక, యాంకర్ రేష్మ, అంతోటి నాగమణి, గౌరవరపు సునీత తదితరులతో పాటు ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు, సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో విలేకరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్‌నగర్‌లో "తెలుగులో కవిత్వోద్యమాలు" సర్టిఫికెట్ కోర్సు ప్రారంభం





హయత్‌నగర్, మార్చి 9 (నగర నిజం): ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్‌నగర్‌లో తెలుగు విభాగం ఆధ్వర్యంలో "తెలుగులో కవిత్వోద్యమాలు" అనే అంశంపై సర్టిఫికెట్ కోర్సును లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కళాశాల 'ప్రిన్సిపాల్ డా. సురేష్ బాబు' అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ ప్రతిబింబమే సాహిత్యం అని, దేశ కాల పరిస్థితులకు అనుగుణంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో మార్పులు చోటు చేసుకుంటాయని తెలిపారు. ఈ మార్పులను సాహిత్యం అనేక ప్రక్రియల ద్వారా నమోదు చేస్తూ ప్రజలను నిరంతరం చైతన్యపరుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఇందిరా, తెలుగు విభాగాధిపతి డా. బి. నరసింహ, అధ్యాపకులు డా. వెంకటలక్ష్మి, డా. శశిధర్, యాదయ్య, మల్లేశం, డా. విజయలక్ష్మి, డా. అపర్ణ చతుర్వేది తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# డిఫాల్ట్ మిల్లర్లకు ఊరట కల్పించాలి

**డిఫాల్ట్ మిల్లర్లపై 25 శాతం పెనాల్టీ, 12 శాతం వడ్డీ మాఫీ చేయాలి**

**ప్రభుత్వ బకాయిలు విడుదల చేసి నాలుగు వాయిదాలలో బియ్యం సమర్పించే అవకాశం ఇవ్వాలి**

**పెనాల్టీ, వడ్డీ మాఫీ చేసి నాలుగు వాయిదాలలో బియ్యం సమర్పించే అవకాశం ఇవ్వాలి**

**వనపర్తి జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ కలెక్టర్ కు వినతి పత్రం**





వనపర్తి, జిల్లా 9, మార్చి (నగర నిజం) : వనపర్తి జిల్లా డిఫాల్ట్ మిల్లర్లపై విధించిన 25 శాతం పెనాల్టీ, 12 శాతం వడ్డీ మాఫీ చేసి ప్రభుత్వానికి బాకీగా ఉన్న బియ్యాన్ని నాలుగు వాయిదాలలో సమర్పించి సివిల్ సప్లై బాకీలు తీర్చుకునే అవకాశం కల్పించాలని వనపర్తి జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమా నాయక్ కు వినతి పత్రం అందజేశారు.రాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసియేషన్ పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాట్లాడిన సంఘం ప్రతినిధులు, రైతులు--ప్రభుత్వం మధ్య వారధిగా పనిచేస్తున్న రైస్ మిల్లు వ్యవస్థ ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నడుస్తున్న ఈ రంగం గత కొన్ని సంవత్సరాలుగా నష్టాల బాటలో సాగుతోందని, రాష్ట్రంలో ఇప్పటికే మూడో వంతు రైస్ మిల్లులు డిఫాల్ట్ స్థితికి చేరుకున్నాయని పేర్కొన్నారు.ఇటీవల కరీంనగర్ జిల్లాలో డిఫాల్ట్ మిల్లర్ కుటుంబానికి చెందిన మహిళ తణుకు స్వప్న ఆత్మహత్య చేసుకున్న ఘటన మిల్లర్ల పరిస్థితిని ప్రతిబింబిస్తోందని తెలిపారు. అదే పరిస్థితి రాష్ట్రంలోని అనేక మిల్లర్లకు ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అధిక విద్యుత్ చార్జీలు, ధాన్యం ఇచ్చిన వెంటనే బియ్యం లిఫ్టింగ్ చేయకపోవడం, ధాన్యం నిల్వలో తరుగు, నష్టం, ధాన్యం నాణ్యత లోపంతో అధిక నూకలు రావడం వంటి అనేక కారణాల వల్ల రైస్ మిల్ పరిశ్రమ తీవ్ర నష్టాలను ఎదుర్కొంటోందని వివరించారు. కొంతమంది మిల్లర్లు అవగాహన లోపంతో మరింత నష్టపోయి డిఫాల్ట్ మిల్లర్లుగా మారుతున్న పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.ఇంకా మిల్లర్లకు ప్రభుత్వం నుంచి రావాల్సిన మిల్లింగ్, రవాణా, డ్రై ఏజ్, కస్టోడియన్ చార్జీలు గత కొన్ని సంవత్సరాలుగా బకాయిగా ఉన్నాయని, వాటిని తక్షణమే విడుదల చేయాలని కోరారు. అలాగే డిఫాల్ట్ మిల్లర్లపై విధించిన 25 శాతం పెనాల్టీ, 12 శాతం వడ్డీ మాఫీ చేసి ప్రభుత్వానికి బాకీగా ఉన్న బియ్యాన్ని నాలుగు వాయిదాలలో సమర్పించే విధంగా అనుమతి ఇవ్వాలని వినతిపత్రంలో కోరారు.రాష్ట్రంలోని రైస్ మిల్ పరిశ్రమను కాపాడి వేలాది మంది కార్మికులకు ఉపాధి కొనసాగించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలో స్వర్గీయ జెల్ల రామకృష్ణ గౌడ్ మూడవ వర్ధంతి సందర్భంగా పేదలకు అన్నదాన నిర్వహించిన కుటుంబ సభ్యులు




నాదర్గుల్ మార్చ్ 9 (నగర నిజం) నాగర్ కర్నూలు జిల్లా చారగొండ మండలం తుర్కలపల్లి గ్రామానికి చెందిన జెల్ల నాగేష్ లక్ష్మమ్మ ల రెండవ కొడుకు జెల్ల రామకృష్ణ గౌడ్ అతి చిన్న వయసులో పరమపదించారు అతని వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం అతని జ్ఞాపకార్థం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారి తల్లిదండ్రులు తెలిపారు.ఈ సంవత్సరం నాదర్గుల్లోని మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలో 250 మంది అనాధలకు జెల్ల రామకృష్ణ గౌడ్ మూడో వర్ధంతి సందర్భంగా అతని జ్ఞాపకార్థం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జెల్ల వెంకటయ్య గౌడ్, బాలగోని శివ గౌడ్, జెల్ల జానయ్య గౌడ్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ



చౌటుప్పల్ 9 మార్చి (నగర నిజం) : భారతీయ జీవిత బీమా సంస్థ(ఎల్ఐసీ), ఇన్సూరెన్స్ ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డి.ఎస్.పి పటోళ్ల మధుసూదన్ రెడ్డి, ఎల్ఐసి చౌటుప్పల్ శాఖ ఏబీఎం సత్యనారాయణ,భాస్కర్ రావు, అరుణ,పుర చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, మండల విద్యాధికారి ఎలికట్టె గురువారావు హాజరై విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డి.ఎస్.పి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే సరైన విద్యా బోధన ఉంటుందని అన్నారు. ఏబీఎం సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని, పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరారు. పుర చైర్మన్ మోగుదాల పావని మాట్లాడుతూ దాతృత్వం లేనివారు పేద వాళ్ళు అవుతారని, కోట్లు సంపాదించిన సహాయం చేసే గుణం ఉండాలని తెలిపారు.పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో వ్యవసాయ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్ణ శివకుమార్, కార్యక్రమ సమన్వయకర్త కూరెళ్ళ సత్యనారాయణ,భాస్కర్, నరసయ్య, రాంబాబు నాగమణి జానకి, హేమలత, మాధవరెడ్డి, భాగ్యశ్రీ, శ్రవణ్ కుమార్,జనార్దన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, శోభ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి మహిళా ఉద్యోగులకు సన్మానం



చౌటుప్పల్ 9 మార్చి ( నగర నిజం ) : చౌటుప్పల్ మండల కేంద్రంలోని భారతీయ జీవిత బీమా సంస్థ చౌటుప్పల్ శాఖ కార్యాలయంలో ఏబీఎం సత్యనారాయణ సమక్షంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సంఘం ఆధ్వర్యంలో ఎల్ఐసి మహిళా ఉద్యోగస్తులకు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు చినుకని మల్లేశం యాదవ్, మిర్యాల విజయ్ కుమార్, పర్నె శ్రీనివాస్ రెడ్డి,గుర్రం శ్రీనివాస్,గంజి నరహరి, కట్ట కృష్ణ, బి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు









కుత్బుల్లాపూర్, 9 (నగర నిజం ప్రతినిధి):అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలానగర్ పోలీస్ స్టేషన్ లో సోమవారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళా సాధికారత, భద్రత మరియు సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రను గుర్తిస్తూ ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహిళా పోలీస్ సిబ్బందినిసన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమం మొత్తం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నర్సింహా రాజు ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా మహిళా పోలీస్ అధికారుల సేవలను గుర్తిస్తూ వారిని పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. రోజువారీ విధుల్లో నేర నియంత్రణ, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో మహిళా పోలీస్ సిబ్బంది చేస్తున్న కృషిని అధికారులు ప్రశంసించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఏసీపీ నరేష్ రెడ్డి నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రతిభను నిరూపిస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. ముఖ్యంగా పోలీస్ విభాగంలో మహిళా సిబ్బంది ధైర్యం, పట్టుదలతో బాధ్యతలు నిర్వర్తిస్తూ సమాజ రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. నేరాల నియంత్రణలో మహిళా పోలీసుల కృషి, తెగింపు, నాయకత్వ లక్షణాలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. మహిళా సిబ్బంది చూపుతున్న సేవా భావం, ప్రజల పట్ల ఉన్న నిబద్ధత పోలీస్ శాఖకు గౌరవాన్ని తీసుకువస్తుందని తెలిపారు.అనంతరం ఇన్‌స్పెక్టర్ నర్సింహా రాజు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. నేటి కాలంలో మహిళలు విద్య, ఉపాధి, పరిపాలన, రక్షణ రంగాల్లో సమానంగా ముందుకు సాగుతూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. పోలీస్ శాఖలో మహిళా సిబ్బంది చూపుతున్న సేవా తపన యువతకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు.కార్యక్రమం సందర్భంగా మహిళా పోలీస్ సిబ్బంది తమ అనుభవాలను పంచుకుంటూ మహిళల భద్రత, సాధికారతపై అవగాహన పెంచాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. మహిళలు ధైర్యంగా ముందుకు రావాలని, ఏ సమస్య వచ్చినా పోలీసులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహిళా ఎస్ఐ సరితా రెడ్డి, సిబ్బంది శ్వేత, స్వాతి, నావనీత, అంజలి, మాధవి, అరుణ, శ్రీదేవి, చంద్రకళ తో పాటు జీఎంఆర్ మహిళా సిబ్బంది పాల్గొని అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ముగిసింది.

# రవీంద్ర భారతిలో ఘనంగా ‘వర్చస్-2026’ మేధో ప్రతిభ వేడుకలు





హైదరాబాద్ , 9 (నగర నిజం ప్రతినిధి):పోటీ విద్యా పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాలల విజయాలను గుర్తిస్తూ క్వెస్ట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతీలో “వర్చస్–2026 – మేధో ప్రకాశం మరియు విధాన నైపుణ్య వేడుకలు” ఘనంగా నిర్వహించారు. యువ మేధావులను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రముఖులు, విద్యావేత్తలు, పాఠశాలల ప్రతినిధులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరించారు. గణితం, సైన్స్ మరియు ఇంగ్లీష్ వంటి విద్యా విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గణిత చాంపియన్, సైన్స్ చాంపియన్, ఇంగ్లీష్ చాంపియన్ బిరుదులు ప్రదానం చేసి ప్రశంసించారు. అలాగే విద్యార్థులను పోటీ పరీక్షల్లో పాల్గొనడానికి ప్రోత్సహించి ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలలకు ఉత్తమ ప్రదర్శన పాఠశాల అవార్డులు అందజేశారు.విద్యార్థులకు మార్గదర్శకత్వం అందిస్తూ విద్యా విజయాలకు తోడ్పడిన ఉపాధ్యాయులను కూడా ఈ కార్యక్రమంలో సన్మానించారు. విద్యార్థుల అభివృద్ధికి కృషి చేసిన ఉపాధ్యాయుల సేవలను గుర్తిస్తూ వారికి టీచర్ ఎక్సలెన్స్ అవార్డులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన క్వెస్ట్ కౌన్సిల్ చైర్మన్ వట్నాల శ్రీనివాస్ విద్యార్థుల్లో మేధోపరమైన ఆసక్తిని పెంపొందించడం, పోటీ తత్వాన్ని అభివృద్ధి చేయడం విద్యా వ్యవస్థలో అత్యంత ముఖ్యమని తెలిపారు. విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా విశ్లేషణాత్మక ఆలోచనను పెంపొందించుకొని అన్ని విద్యా రంగాల్లో రాణించాలని సూచించారు.యువ మేధావుల విజయాలను అభినందిస్తూ, భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దడంలో విద్యా ప్రతిభ ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులు నిరంతరం కృషి చేస్తూ జ్ఞానాన్ని పెంపొందించుకుంటే దేశ అభివృద్ధికి తోడ్పడగలరని తెలిపారు. విద్యార్థుల విజయాలను జరుపుకోవడమే కాకుండా వారికి మరింత ప్రోత్సాహం కల్పించేందుకు వర్చస్--2026 కార్యక్రమం ఒక ముఖ్య వేదికగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

# ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయాలి

**విద్యార్థులు ఉన్నతంగా చదివి వృద్ధిలోకి రావాలి**

**సర్వేలు గ్రామ మాజీ సర్పంచ్ కట్టెల భిక్షపతి**

**పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేత**



ఇబ్రహీంపట్నం, మార్చి 9 ( నగరనిజం ) : పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని సర్వేలు మాజీ సర్పంచ్ కట్టెల బిక్షపతి, బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ నలపరాజు స్వామి తెలిపారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపూర్ మండలం సర్వేలు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిలివేరు యాదగిరి సహకారంతో ఏర్పాటు చేసిన 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని పంపిణి కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. సిలివేరు యాదగిరి మాట్లాడుతూ.. ఇదే పాఠశాలలో చదువుకుని ఇంత వరకు వచ్చానాని గుర్తు చేశారు. పాఠశాల విద్యార్థులకు సహాయ సహకారం అందించడానికి ఎల్లప్పుడూ ముందు ఉంటామని అన్నారు. ప్రణాళిక బద్దంగా చదివితే అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు సులువుగా ఉంటుందన్నారు. అదేవిదంగా 10 వ తరగతిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థి కి రూ.5వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికీ రూ.3 వేలను అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతర పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు బోయ చందు, ఈసం శేఖర్, ఈసం గీతా రామకృష్ణ, వీరమల్ల నరసింహ, బీఆర్ఎస్వి మునుగోడు ఇంచార్జి నలపరాజు రమేష్, మాజీ వార్డ్ సభ్యులు పగిళ్ల రవీందర్, సీనియర్ నాయకులు కట్టెల మల్లేష్, కట్టెల సత్యం, తెలుకుంట్ల సంజయ్, సుర్వి లింగస్వామి, సికిలమెట్ల గణేష్, సిలువేరు శంకర్, సికిలమెట్ల రాజు, నాంపల్లి లింగస్వామి, దుబ్బాక భరత్, సిలివేరు రఘుపతి, పగిళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# కుత్బుల్లాపూర్‌లో “నైనా బ్యాంక్వెట్ హాల్ లగ్జరీ రూమ్స్” ఘన ప్రారంభం







కుత్బుల్లాపూర్, 9(నగర నిజం ప్రతినిధి): కుత్బుల్లాపూర్ గ్రామంలో బ్యాంక్ ఆఫ్ బరోడా భవనం 3వ, 4వ అంతస్తుల్లో ఏర్పాటు చేసిన “నైనా బ్యాంక్వెట్ హాల్ ఢ లగ్జరీ రూమ్స్” ను ఇటీవల పునరుద్ధరణ (రెనోవేషన్) చేసి ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా ఇన్‌చార్జ్ ఎస్. మల్లారెడ్డి, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, కృష్ణ కుంజ్ అపార్ట్మెంట్ బిల్డర్ నవీన్ పాల్గొని బ్యాంక్వెట్ హాల్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ పరిసర ప్రాంతాల్లో మధ్యతరగతి కుటుంబాలు వివాహాలు, శుభకార్యాలు మరియు ఇతర కార్యక్రమాలు నిర్వహించేందుకు సరసమైన ధరల్లో మంచి సౌకర్యాలతో బ్యాంక్వెట్ హాల్ అందుబాటులోకి రావడం అభినందనీయమని పేర్కొన్నారు.ఇలాంటి సదుపాయాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వారు తెలిపారు.కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులను నైనా బ్యాంక్వెట్ హాల్ యజమాని జగదీష్ మరియు వారి కుటుంబ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నల్ల జై శంకర్ గౌడ్, పులి బలరాం, కంది శ్రీరాములు, వేముల రమేష్తో పాటు కృష్ణ కుంజ్ అపార్ట్మెంట్ సొసైటీ సభ్యులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.కుత్బుల్లాపూర్ ప్రాంత ప్రజలకు ఈ బ్యాంక్వెట్ హాల్ మంచి సౌకర్యాలతో అందుబాటులో ఉండి వివిధ శుభకార్యాలకు ఉపయోగపడాలని అతిథులు ఆకాంక్షించారు.



# భవన్స్ న్యూ సైన్స్ కాలేజీలో మార్చి 13న "ఉద్భవాథాన్-2కె26" హ్యాకథాన్




హైదరాబాద్, 9 మార్చి (నగర నిజం) : నారాయణగూడలోని భవన్స్ న్యూ సైన్స్ కాలేజీ మార్చి 13, 2026న "ఉద్భవాథాన్-2కె26" పేరుతో 10 గంటల సుదీర్ఘ హ్యాకథాన్ నిర్వహించనుంది. విద్యార్థుల్లో ఆవిష్కరణలు, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడం, నిజ జీవిత సవాళ్లకు సాంకేతిక పరిష్కారాలను కనుగొనేలా ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు.ఈ హ్యాకథాన్‌లో కృత్రిమ మేధస్సు, ఓపెన్ ఆవిష్కరణలు, ఏజెంటిక్ కృత్రిమ మేధస్సు వంటి ఆధునిక సాంకేతిక అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. పోటీలో ప్రతిభ కనబరిచిన విజేతలకు రూ.50,000 నగదు బహుమతి కేటాయించినట్లు నిర్వాహకులు తెలిపారు. దీని ద్వారా విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు, వ్యవస్థాపక ఆలోచనలకు ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు.హ్యాకథాన్ సమయంలో ప్రాజెక్ట్ అభివృద్ధి కోసం ప్రతి పాల్గొనేవారికి లోవబుల్ వేదిక నుంచి 10 డాలర్ల క్రెడిట్ అందించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి దేవ్‌నోవేట్ సంస్థ ప్రాయోజకత్వం అందిస్తోంది. కార్యక్రమాన్ని గూగుల్, మెటా సంస్థలు వర్చువల్ విధానంలో ధృవీకరించనున్నట్లు తెలిపారు. దీనితో ఈ కార్యక్రమానికి మరింత గుర్తింపు లభించనుంది.సాంకేతిక రంగంలో అత్యుత్తమ ప్రమాణాలను ప్రోత్సహించడంలో భవన్స్ న్యూ సైన్స్ కాలేజీ ముందుంటుందని కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. కృష్ణారావు తెలిపారు. విద్యార్థులు తమ ఆలోచనలను ఆచరణాత్మక పరిష్కారాలుగా మార్చుకునేందుకు ఈ హ్యాకథాన్ గొప్ప వేదికగా ఉపయోగపడుతుందని చెప్పారు.

# కల్తీ వ్యాపారులపై పీడీ యాక్ట్ పెట్టాలి రాజనాల శ్రీహరి డిమాండ్



వరంగల్ మార్చ్ 9 (నగరనిజం న్యూస్ );రోజురోజుకూ పెరుగుతున్న కల్తీ దందాలను ప్రభుత్వం వెంటనే అరికట్టాలని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి డిమాండ్ చేశారు. కల్తీ చేసే వారు ఎంతటి వారైనా వారిపై పీడీ యాక్ట్ పెట్టి కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు.కల్తీ చేసే వారిని పట్టుకుని డబ్బులు తీసుకుని వారిని విడుదల చేసే అధికారులు ఉన్నా, అలాగే ఎంతటి రాజకీయ నాయకులైనా వారి ప్రమేయం ఉన్నా వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.ప్రస్తుతం చిన్న చిన్న దుకాణాల దగ్గర నుంచి పాలు, టీ పొడి, అల్లం పేస్ట్, వెల్లుల్లి పేస్ట్, వంట నూనెతో పాటు అనేక నిత్యావసర వస్తువుల్లో కల్తీ జరుగుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ప్రజలు రోజూ వాడే కొన్ని మందుల్లో కూడా కల్తీ జరుగుతోందని సమాచారం వస్తోందని పేర్కొన్నారు.ఇలాంటి కల్తీ వస్తువులను తయారు చేసే కేంద్రాలు కూడా అనేకం ఉన్నాయని, వాటిని వెంటనే గుర్తించి నియంత్రించకపోతే రాబోయే రోజుల్లో ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ప్రస్తుతం ప్రజలను బాధిస్తున్న క్యాన్సర్ వంటి వ్యాధులు కూడా ఇలాంటి కల్తీ ఆహార పదార్థాల వల్లే వస్తున్నాయని వైద్యులు చెబుతున్నారని ఆయన తెలిపారు.అందుకే వెంటనే ఫుడ్ సేఫ్టీ డిపార్ట్మెంట్లో ఉన్నతాధికారులను నియమించి, కల్తీ వ్యాపారం చేసే వారందరినీ పట్టుకుని వారిపై పీడీ యాక్ట్ పెట్టి కఠినంగా శిక్షించాలని రాజనాల శ్రీహరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజల ఆరోగ్యం చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ప్రభుత్వాలు, మహిళలు వివక్షత నిర్మూలనకు, సమాన హక్కులు సాధించుకోవడం కోసం కృషి చేయాలి

**అరణ్య అగ్రికల్చరల్ కో ఫౌండర్ అండ్ సీఈవో పద్మ కొప్పుల**

**ఘనంగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆఫీసర్స్,ఎంప్లాయీస్ యూనియన్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం**






హైదరాబాద్ మార్చ్ 9 (నగరనిజం న్యూస్ );అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ ల సంయుక్త ఆద్వర్యం లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి రాష్ట్ర హైకోర్టు జడ్జి డాక్టర్ జి రాధా రాణి ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా అరణ్య అగ్రికల్చరల్ కో ఫౌండర్ అండ్ సీఈవో పద్మ కొప్పులమాట్లాడుతూ "మహిళలు సాధించిన పురోగతిని బట్టే దేశం యొక్క పురోగతిని కొలుస్తాను"అన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పేర్కొన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసారు. ఐక్యరాజ్య సమితి ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని "మహిళల, బాలికలందరి హక్కులు, న్యాయం, కార్యాచరణకు" అంకితం చేసింది. ప్రపంచం మొత్తం మీద ఇప్పటికీ అనేక ప్రాథమిక అంశాలైన ఉద్యోగం, ఆర్థికపరమైన, రక్షణ, కుటుంబ, ఆస్తి, సంచారం (,వ్యాపారం, పదవీ విరమణ లాంటి అంశాలలో పురుషులతో పాటు సమాన హక్కులు లేవు. సాంఘిక పరమైన కట్టుబాట్లు, వివక్షత తో కూడిన చట్టాల రూపంలో మహిళలు, బాలికలు అభివృద్ధి లో అడ్డంకులను ఎదుర్కొంటూనే ఉన్నారు. ఐక్యరాజ్య సమితి "మహిళల స్థితి గతులను అధ్యయనం" చెయ్యటానికి ఏర్పాటు చేసిన అత్యున్నత స్థాయి కమిటీ (జూబె 70) ప్రభుత్వాలు, పౌర సమస్యల మీద పనిచేసే సంస్థలు మహిళలు వివక్షత నిర్మూలనకు, సమాన హక్కులు సాధించుకోవడం కోసం కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చింది.అనంతరం ఉమెన్ సబ్ కమిటీ ఏఆర్ ఆర్ బి ఈ ఎస్ కన్వీనర్ ఎన్. మీనా తెలంగాణ గ్రామీణ బ్యాంకు చైర్మన్ కె ప్రతాపరెడ్డి, జనరల్ సెక్రటరీ వెంకట్రామయ్య ,ఏపీ టి ఆర్ ఆర్ బి ఈ ఏ ప్రెసిడెంట్ బి రవికాంత్, ఏ ఐ ఆర్ ఆర్ బి ఈ సెక్రటరీ జనరల్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు మహిళా దినోత్సవాన్ని విశిష్టతను వివరించారు.1.. మహిళల హక్కుల కోసం, రక్షణకోసం ఐక్యంగా కృషి చెయ్యాలి, విధాన నిర్ణయ వేదికలలో, యూనియన్ కార్యకలాపాలలో మహిళలను ప్రోత్సహించాలని, పని ప్రదేశాలలో లైంగిక వేధింపులను నిరోధించాలని, మహిళా ఉద్యోగుల పోస్టింగ్, బదిలీలలో ప్రభుత్వ మార్గదర్శకాలు అమలు చెయ్యాలని,సౌకర్యం కల్పించాలని,. అన్ని ఆఫీసులు శాఖలలో శాఖలలో మహిళలకు ప్రత్యేక రెస్ట్ రూమ్ సౌకర్యం కల్పించాలని, పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలలో 33 శాతం మహిళలకు కేటాయించి అమలు చెయ్యాలి. కమిటీలను ఏర్పాటు చెయ్యాలిపూూాని చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని వక్తలు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు యూనియన్లతో మహిళా దినోత్సవం జరిగింది ఈ కార్యక్రమంలో క్రాంతి కుమార్ మక్కాడ్ అధ్యక్షులు ఆఫీసర్స్ అసోసియేషన్, ప్రధాన కార్యదర్శి ఆఫీస్ అసోసియేషన్ అశోక్, పి వేణు రావు అధ్యక్షులు ఎంప్లాయిస్ యూనియన్, ఏ బాబు ప్రధాన కార్యదర్శి ఎంప్లాయిస్ యూనియన్, ఎన్ ప్రకాశం సిసి ఏ ఐ ఆర్ ఆర్ బి ఏ కె భిక్షమయ్య, సిసి నెంబర్ రమేష్ భూపాల్, సతీష్ అధ్యక్షులు బి ఎఫ్ ఎఫ్ ఐ , ఉమెన్స్ ప్రతినిధి హరీఫా ,కీర్తి శాలిని, భార్గవి, దివ్య, శిల్ప, శైలజ, నిరోషా, తోపాటు తెలంగాణలోని 17 రీజియన్ల నుండి సుమారు 500 మంది పైగా మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.



# భోజనం చేసిన తరువాత స్నానం చేస్తే కలేగే అనర్ధాలు



హైదరాబాద్ మార్చ్ 9 (నగరనిజం);తిన్న తరువాత స్నానం చేయకూడదు అని పెద్దలు చెబుతూ ఉంటారు. కానీ చాలా మంది పెద్దగా ఆలోచించకుండా తిన్న తరువాత వెంటనే స్నానం చేస్తూ ఉంటారు. ఇది సాధారణంగా అనిపించినా, కొన్ని సందర్భాల్లో వెంటనే స్నానం చేయడం శరీరానికి అంత మంచిది కాకపోవచ్చు. జీర్ణక్రియ అనేది వెంటనే జరిగిపోయే ప్రక్రియ కాదు. ఆహారం జీర్ణం అవ్వడానికి కొంత సమయంతో పాటు కొంత శక్తి కూడా అవసరం. భోజనం చేసిన తరువాత స్నానం చేయడం వల్ల శరీర ఉష్ణోగ్రతలో మార్పులు వస్తాయి. దీంతో జీర్ణక్రియకు కొంత అంతరాయం కలిగే అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.ఈ సమస్యలు వచ్చే అవకాశం..భోజనం చేసిన తరువాత శరీరం జీర్ణక్రియ మోడ్ లోకి వెళ్లిపోతుంది. ఆ సమయంలో రక్తం ఎక్కువగా పొట్టకు సరఫరా అవుతుంది. జీర్ణక్రియ ఎంజైమ్ లు పని చేయడం మొదలుఅవుతాయి. శరీరం మొత్తం ఆహారాన్ని జీర్ణం చేయడానికి ప్రయత్నిస్తుంది. భోజనం చేసిన తరువాత శరీరం దృష్టి అంతా ఆహారం జీర్ణం చేయడంపైనే ఉంటుంది. ఈ సమయంలో వేడి లేదా చల్లటి నీటితో స్నానం చేయడం వల్ల శరీరం తన దృష్టిని శరీర ఉష్ణోగ్రత నియంత్రణ వైపు మళ్లిస్తుంది. శరీరం ఉష్ణోగ్రతను నిర్వహించడానికి రక్తప్రసరణను సర్దుబాటు చేస్తుంది. దీని వల్ల జీర్ణక్రియ కొంత సేపు అలస్యం అవుతుంది. ఫలితంగా కడుపు ఉబ్బరం, గ్యాస్, పొట్ట బరువుగా అనిపించడం వంటి సమస్యలు తలెత్తుతాయని నిపుణులు తెలియజేస్తున్నారు.కనీస వ్యవధి ఉండాలి..కనుక భోజనం చేసిన వెంటనే స్నానం చేయకూడదని భోజనం చేసిన 30 నుండి 45 నిమిషాల తరువాత స్నానం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. జీర్ణక్రియ పూర్తిగా మొదలైన తరువాత స్నానం చేయడం మంచిదని నిపుణులు తెలియజేస్తున్నారు. కొన్ని సార్లు సాధారణంగా తీసుకునే విషయాలు కూడా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయని, భోజనం చేసిన వెంటనే స్నానం చేయడం అంత మంచిది కాదని నిపుణులు పేర్కొంటున్నారు.

# తైక్వాండో మాస్టర్ మనోహర్ ఆధ్వర్యంలో..

**తాండూర్ లో జిల్లా స్థాయి సెలెక్షన్స్**





నగర నిజం తాండూర్(ప్రతినిధి మార్చ్9:వికారాబాద్ జిల్లా తాండూర్ లో తైక్వాండో జిల్లా స్థాయి సెలెక్షన్స్ శివం హై స్కూల్ ఆవరణలో నిర్వ హించారు. ఈ పోటీలలో 100మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కొరిగిలో సెలెక్ట్ ఐన వారికి మార్చ్ 28, 29వ తేదీలలో హైద్రాబాద్ లో రాష్ట్ర స్థాయి తైక్వోండో టోర్నమెంట్ పోటీలలో పాల్గొననున్నట్లు వికారాబాద్ జిల్లా తైక్వాండో ప్రధాన కార్యదర్శి మాస్టర్ మనోహర్ తెలిపారు. పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు మాస్టర్ కుషల్ చేతుల మీదుగా సర్టిఫికెట్, మెడల్ మెమోంటోస్ అందజేశారు.ఈ కార్యక్రమంలో తై క్వాండో క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఆదురి గ్రూప్ రియల్ ఎస్టేట్ రంగంలో సేవలు విస్తరణ




హైదరాబాద్, 9 (నగర నిజం ప్రతినిధి):రియల్ ఎస్టేట్ రంగంలో విశ్వసనీయ సేవలు అందిస్తూ ఆదురి గ్రూప్ – ఆదురి ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ముందుకు సాగుతోంది. ప్రాపర్టీ రంగంలో పెట్టుబడిదారులకు సరైన మార్గదర్శకత్వం అందిస్తూ సంస్థ సేవలను విస్తరిస్తోంది.సంస్థకు చెందిన ప్రాపర్టీ నిపుణుడు వి. సురేష్ ఆధ్వర్యంలో పెట్టుబడిదారులకు నమ్మకమైన స్థలాలు, ప్రాజెక్టులపై సమగ్ర సమాచారం అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.సంస్థ కార్పొరేట్ కార్యాలయం కేపీహెచ్‌బీ కాలనీ 5వ ఫేజ్, కూకట్‌పల్లి, హైదరాబాద్ లో ఉండగా, బంజారాహిల్స్ మరియు ఎల్‌బీనగర్ ప్రాంతాల్లో శాఖలు నిర్వహిస్తోంది.బెంగళూరు హైవే, ముంబై హైవే, వరంగల్ హైవే, విజయవాడ హైవే ప్రాంతాల్లో సంస్థ ప్రాజెక్టులు అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. "ఈ రోజు పెట్టుబడి – రేపటి మంచి భవిష్యత్తు" అనే నినాదంతో పెట్టుబడిదారులకు మెరుగైనఅవకాశాలను అందిస్తున్నట్లు సంస్థ వెల్లడించింది.మరిన్ని వివరాల కోసం మొబైల్ నంబర్లు: 8688594186, 9381795741 ను సంప్రదించవచ్చని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# మై హోమ్ మంగళల, అదిర జ్యువెలర్స్‌లో మహిళా దినోత్సవ వేడుకలు





ఎల్బీనగర్, మార్చి 9 (నగర నిజం): 'మై హోమ్ మంగళల' మరియు 'అదిర జ్యువెలర్స్' లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో "వాసవి మహిళా సమైక్య ఫౌండర్ ప్రెసిడెంట్, (బీజేపీ నాయకురాలు) ఉప్పల రాజ్యలక్ష్మి" ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'ఉప్పల రాజ్యలక్ష్మి' మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళలు విద్య, ఉద్యోగాలు, వ్యాపారం వంటి రంగాల్లో ప్రతిభ చాటుతూ దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళల సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కలిసి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా నాయకులు, సభ్యులు పాల్గొని మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

10 మంగళవారం,మార్చి,2026

# కూకట్‌పల్లిలో నల్లచెరువు పార్కును ప్రారంభించనున్న ముఖ్యమంత్రి



కుత్బుల్లాపూర్, 9 (నగర నిజం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సాయంత్రం కూకట్‌పల్లి ప్రాంతానికి రానున్నారు. ఆక్రమణలను తొలగించి అభివృద్ధి చేసిన నల్లచెరువు పార్కును ఆయన ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ప్రాంతంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

ముఖ్యమంత్రి రాక సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ బాధ్యుడు బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. సభ నిర్వహించే ప్రదేశాన్ని సందర్శించి ప్రజలు కూర్చునేందుకు ఏర్పాటు చేసిన వేదికలు, కూర్చొనే ఏర్పాట్లు, వాహనాల నిలుపుదల స్థలాలు, ఇతర సౌకర్యాలపై సమగ్రంగా సమీక్షించారు. కార్యక్రమం విజయవంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కార్యకర్తలకు సూచించారు.ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలు, కుంటలు, చెరువులు, చెరువు శిఖం భూములు వంటి ప్రజా ఆస్తులను కాపాడటానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రభుత్వ భూములను ఎవరు ఆక్రమించినా వదిలిపెట్టే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఇలాంటి ఆక్రమణలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.రాష్ట్రంలో చెరువులు, కుంటలు వంటి నీటి వనరులను సంరక్షించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. గతంలో ఆక్రమణల కారణంగా నిర్లక్ష్యానికి గురైన చెరువులను తిరిగి పునరుద్ధరించి ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. నల్లచెరువు అభివృద్ధి కూడా ఆ దిశలో తీసుకున్న ముఖ్యమైన చర్యగా వివరించారు.నల్లచెరువు పార్క్ అభివృద్ధి ద్వారా కూకట్‌పల్లి ప్రాంత ప్రజలకు విశ్రాంతి, వినోదం కోసం అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. పచ్చదనం పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వడం, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడం వంటి లక్ష్యాలతో ఈ పార్కును అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చేతుల మీదుగా నల్లచెరువు పార్క్ ప్రారంభం కావడం ద్వారా ఈ ప్రాంతానికి మరింత ప్రాధాన్యం పెరుగుతుందని, భవిష్యత్తులో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు.

# రియల్ ఎస్టేట్ రంగంలో సేవలను విస్తరిస్తున్న ఆడురి గ్రూప్






హైదరాబాద్ , 9 (నగర నిజం ప్రతినిధి):రియల్ ఎస్టేట్ రంగంలో విశ్వసనీయ సేవలు అందిస్తూ ఆడురి గ్రూప్ -- ఆడురి ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తన కార్యకలాపాలను విస్తృత స్థాయిలో అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతోంది. పెట్టుబడిదారులకు నమ్మకమైన స్థలాలు, సరైన ప్రాజెక్టులు అందించడమే లక్ష్యంగా సంస్థ సేవలను మరింత విస్తరించడంతో పాటు ప్రాపర్టీ రంగంలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.రియల్ ఎస్టేట్ రంగంలో ప్రస్తుతం పెట్టుబడులకు మంచి అవకాశాలు ఉన్న నేపథ్యంలో పెట్టుబడిదారులకు సరైన మార్గదర్శకత్వం అందించడం ఎంతో అవసరమని సంస్థ పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆడురి ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రాపర్టీ రంగంలో అనుభవజ్ఞులైన నిపుణులతో కలిసి పెట్టుబడిదారులకు సమగ్ర సమాచారం అందిస్తూ ముందుకు సాగుతోంది.

సంస్థకు చెందిన ప్రాపర్టీ నిపుణుడు వి. సురేష్ ఆధ్వర్యంలో పెట్టుబడిదారులకు నమ్మకమైన స్థలాలు, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ఉన్న ప్రాజెక్టులపై పూర్తి వివరాలు అందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో విలువ పెరిగే ప్రాంతాలను గుర్తించి పెట్టుబడిదారులకు సూచనలు ఇవ్వడం, రియల్ ఎస్టేట్ రంగంలో వచ్చే అవకాశాలను వివరించడం వంటి సేవలను సంస్థ అందిస్తోందని వెల్లడించారు. పెట్టుబడిదారులు నమ్మకంతో పెట్టుబడి పెట్టే విధంగా అన్ని వివరాలను పారదర్శకంగా తెలియజేయడం సంస్థ ప్రత్యేకతగా పేర్కొన్నారు.సంస్థ కార్పొరేట్ కార్యాలయం కేపీహెచ్‌బీ కాలనీ (5వ ఫేజ్), కూకట్‌పల్లి, హైదరాబాద్ లో కొనసాగుతుండగా, నగరంలోని కీలక ప్రాంతాలైన బంజారాహిల్స్ మరియు ఎల్‌బీనగర్ ప్రాంతాల్లో కూడా బ్రాంచ్ కార్యాలయాలు నిర్వహిస్తూ సేవలను అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ శాఖల ద్వారా నగరంలోని వివిధ ప్రాంతాల పెట్టుబడిదారులకు సమీపంలోనే సేవలు అందించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న ప్రధాన హైవే ప్రాంతాల్లో సంస్థ పలు ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా బెంగళూరు హైవే, ముంబై హైవే, వరంగల్ హైవే, విజయవాడ హైవే పరిసర ప్రాంతాల్లో రాబోయే కాలంలో మంచి అభివృద్ధి అవకాశాలు ఉన్న నేపథ్యంలో అక్కడ స్థలాల అభివృద్ధి, లేఅవుట్ల రూపకల్పన వంటి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రాంతాలు భవిష్యత్తులో రియల్ ఎస్టేట్ రంగంలో కీలకంగా మారే అవకాశం ఉన్నందున పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు.అదేవిధంగా సంస్థ తన కార్యకలాపాలను తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే పరిమితం చేయకుండా ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రధాన నగరాలైన విజయవాడ మరియు విశాఖపట్నం నగరాల్లో కూడా సంస్థ అడుగుపెట్టినట్లు వెల్లడించారు. అక్కడ కూడా ప్రాపర్టీ రంగంలో పెట్టుబడిదారులకు మంచి అవకాశాలు కల్పించే విధంగా ప్రాజెక్టులు చేపట్టే ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు.పెట్టుబడిదారుల నమ్మకాన్ని పొందడం సంస్థ ప్రధాన లక్ష్యమని, ప్రతి ప్రాజెక్టును నాణ్యతా ప్రమాణాలతో అభివృద్ధి చేయడమే కాకుండా పెట్టుబడి పెట్టే వారికి భవిష్యత్తులో మంచి లాభాలు వచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. "ఈ రోజు పెట్టుబడి -- రేపటి మంచి భవిష్యత్తు" అనే నినాదంతో పెట్టుబడిదారులకు మెరుగైన అవకాశాలు కల్పించడమే సంస్థ ధ్యేయమని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడి పెట్టాలని భావించే వారు మరిన్ని వివరాల కోసం సంస్థ ప్రతినిధులను సంప్రదించవచ్చని తెలిపారు. ఆసక్తి గల వారు 8688594186, 9381795741 మొబైల్ నంబర్లను సంప్రదించి ప్రాజెక్టుల వివరాలు తెలుసుకోవచ్చని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.

# లోకల్ గైడ్ జిల్లా సిబ్బంది జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు





కుత్బుల్లాపూర్, 9 (నగర నిజం ప్రతినిధి):వికారాబాద్ జిల్లా లోకల్ గైడ్ జిల్లా సిబ్బందిగా సేవలు అందిస్తున్న జగన్ కు జన్మదిన సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సహచర పాత్రికేయులు, స్నేహితులు ఆయనను అభినందిస్తూ ఆయురారోగ్యాలతో, విజయాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా హైదరాబాద్ నగర నిజం ప్రతినిధి గోపాల్ మాట్లాడుతూ లోకల్ గైడ్ ద్వారా ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందిస్తూ, సామాజిక అంశాలపై చురుకుగా సేవలు అందిస్తున్న జగన్ సేవలను ప్రశంసించారు. ఆయన మరింత ఉత్సాహంతో తన బాధ్యతలను నిర్వర్తిస్తూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు.జన్మదినాన్ని పురస్కరించుకుని స్నేహితులు, సహచరులు కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను సాధించాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా జగన్ అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# బునాదిగాని కాలువకు నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే -రైతుల్లో ఆనందం






వలిగొండ మార్చి 9:( నగర నిజం )యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలో బస్వాపురం రిజర్వాయర్ నుండి బునాదిగాని చెరువులకు సాగునీటి విడుదల కార్యక్రమం సోమవారం జరిగింది. రాయగిరి దీప్తి హోటల్ సమీపంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కాలువకు నీటిని విడుదల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సాగునీటి సమస్యకు పరిష్కారం లభించిందని వారు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కృషితోనే రైతుల కోరిక నెరవేరిందని మండల నాయకులు మీడియాతో మాట్లాడుతూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కంచనపల్లి గ్రామ సర్పంచ్ రేసు బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పన్నాల మల్లారెడ్డి, బద్దం గౌర రెడ్డి, నిమ్మ రెడ్డి లక్ష్మీకాంత రెడ్డి, ఎడమ రాఘవేందర్ రెడ్డి, రావి సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.బస్వాపురం రిజర్వాయర్ నుంచి నీరు విడుదల కావడంతో మండల పరిధిలోని పలు చెరువులు నిండిపోవడంతో రైతులకు సాగునీటి సమస్య తీరనుందని అధికారులు తెలిపారు.

# తాండూర్ పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చి దిద్దుతాం

**పార్టీలకతీతంగా తాండూరు పట్టణ అభివృద్ధి**

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**







నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 9:పార్టీలకతీతంగా వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ అభివృద్ధి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సాధారణ కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. తాండూర్ పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా మార్చడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన కోసం నిధులు కేటాయిస్తామన్నారు.



# తాండూర్ మున్సిపల్ లో జరిగిన తొలి సమావేశంలో



**13 అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు.**

**ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం**

అంతర్జాతీయ మహిళ దినోత్సవం" సందర్భంగా సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మహిళ కౌన్సిలర్ లకు, ఆర్పిలకు, వార్డు ఆఫీసర్లకు, మున్సిపల్ సిబ్బందికి సన్మానించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# డిఫాల్ట్ మిల్లర్లకు ఊరట కల్పించాలి

**డిఫాల్ట్ మిల్లర్లపై 25 శాతం పెనాల్టీ, 12 శాతం వడ్డీ మాఫీ చేయాలి**
**ప్రభుత్వ బకాయిలు విడుదల చేసి నాలుగు వాయిదాలలో బియ్యం సమర్పించే అవకాశం ఇవ్వాలి**
**పెనాల్టీ, వడ్డీ మాఫీ చేసి నాలుగు వాయిదాలలో బియ్యం సమర్పించే అవకాశం ఇవ్వాలి**
**వనపర్తి జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ కలెక్టర్ కు వినతి పత్రం**




వనపర్తి, 9, మార్చి (నగర నిజం) : డిఫాల్ట్ మిల్లర్లపై విధించిన 25 శాతం పెనాల్టీ, 12 శాతం వడ్డీ మాఫీ చేసి ప్రభుత్వానికి బాకీగా ఉన్న బియ్యాన్ని నాలుగు వాయిదాలలో సమర్పించి సివిల్ సప్లై బాకీలు తీర్చుకునే అవకాశం కల్పించాలని వనపర్తి జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమా నాయక్ కు వినతి పత్రం అందజేశారు.రాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసియేషన్ పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాట్లాడిన సంఘం ప్రతినిధులు, రైతులు--ప్రభుత్వం మధ్య వారధిగా పనిచేస్తున్న రైస్ మిల్లు వ్యవస్థ ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నడుస్తున్న ఈ రంగం గత కొన్ని సంవత్సరాలుగా నష్టాల బాటలో సాగుతోందని, రాష్ట్రంలో ఇప్పటికే మూడో వంతు రైస్ మిల్లులు డిఫాల్ట్ స్థితికి చేరుకున్నాయని పేర్కొన్నారు.ఇటీవల కరీంనగర్ జిల్లాలో డిఫాల్ట్ మిల్లర్ కుటుంబానికి చెందిన మహిళ తణుకు స్వప్న ఆత్మహత్య చేసుకున్న ఘటన మిల్లర్ల పరిస్థితిని ప్రతిబింబిస్తోందని తెలిపారు. అదే పరిస్థితి రాష్ట్రంలోని అనేక మిల్లర్లకు ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అధిక విద్యుత్ చార్జీలు, ధాన్యం ఇచ్చిన వెంటనే బియ్యం లిఫ్టింగ్ చేయకపోవడం, ధాన్యం నిల్వలో తరుగు, నష్టం, ధాన్యం నాణ్యత లోపంతో అధిక నూకలు రావడం వంటి అనేక కారణాల వల్ల రైస్ మిల్ పరిశ్రమ తీవ్ర నష్టాలను ఎదుర్కొంటోందని వివరించారు. కొంతమంది మిల్లర్లు అవగాహన లోపంతో మరింత నష్టపోయి డిఫాల్ట్ మిల్లర్లుగా మారుతున్న పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.ఇంకా మిల్లర్లకు ప్రభుత్వం నుంచి రావాల్సిన మిల్లింగ్, రవాణా, డ్రై ఏజ్, కస్టోడియన్ చార్జీలు గత కొన్ని సంవత్సరాలుగా బకాయిగా ఉన్నాయని, వాటిని తక్షణమే విడుదల చేయాలని కోరారు. అలాగే డిఫాల్ట్ మిల్లర్లపై విధించిన 25 శాతం పెనాల్టీ, 12 శాతం వడ్డీ మాఫీ చేసి ప్రభుత్వానికి బాకీగా ఉన్న బియ్యాన్ని నాలుగు వాయిదాలలో సమర్పించే విధంగా అనుమతి ఇవ్వాలని వినతిపత్రంలో కోరారు.రాష్ట్రంలోని రైస్ మిల్ పరిశ్రమను కాపాడి వేలాది మంది కార్మికులకు ఉపాధి కొనసాగించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళలకు ఘనంగా సన్మానం



గట్టుప్పల.మార్చి 9 నగరనిజం:మహిళా దినోత్సవము పురస్కరించుకుని సోమవారం గట్టుప్పల మండల కేంద్రంలో మహిళ వార్డు సభ్యులను, గ్రామపంచాయతీ కార్మికులను పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు పున్న కిషోర్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి షఫీ, నాయకులు ఆనంద్, వెంకటేశం, శంకరయ్య, జగన్, శ్రీనివాస్, పురుషోత్తం,తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన స్వేరోస్ నగర కార్యదర్శి కుమార్ షాను



హైదరాబాద్, 9 మార్చి (నగర నిజం) : పదో తరగతి పరీక్షలు విద్యార్థుల జీవితంలో ఒక ముఖ్యమైన ఘట్టమని స్వేరోస్ నగర కార్యదర్శి కుమార్ షాను తెలిపారు. భయం వీడి పూర్తి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు.సోమవారం వైదేహి డాల్ఫిన్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి తో కలిసి కుమార్ షాను పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఏడాది కాలంగా విద్యార్థులు పడిన కష్టానికి ప్రతిఫలం అందుకునే సమయం వచ్చిందని తెలిపారు. ప్రశాంతంగా, ఏకాగ్రతతో పరీక్షలు రాస్తే మంచి మార్కులు సాధించగలరని చెప్పారు.పరీక్షలు అంటే భయం కాదని, విద్యార్థుల తెలివితేటలను నిరూపించుకునే ఒక అవకాశమని పేర్కొన్నారు. ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతమైన మనసుతో ప్రశ్నలకు సమాధానాలు రాయాలని సూచించారు.తమ శ్రమపై నమ్మకం ఉంచుకుంటే విజయం తప్పకుండా సాధ్యమవుతుందని, పదో తరగతి పరీక్షల్లో ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

# గుండ్లకుంట చెరువు పూర్తి నిల్వ స్థాయి ప్రాంతంలో అక్రమంగా బియ్యం మిల్లు నిర్మాణం






తూప్రాన్, 9 మార్చి (నగర నిజం) :మెదక్ జిల్లా తూప్రాన్ మండలం యవాపూర్ గ్రామ పరిధిలోని గుండ్లకుంట చెరువు పూర్తి నిల్వ స్థాయి (ఎఫ్ టి ఎల్) ప్రాంతం, బఫర్ జోన్‌లో అక్రమంగా బియ్యం మిల్లు నిర్మాణం చేపడుతున్నారని గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహసిల్దార్, నీటి పారుదల శాఖ అధికారులకు సోమవారం లిఖితపూర్వకంగా వినతి పత్రం అందజేశారు.యవాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి నర్సింలు, చెట్లపల్లి చంద్రశేఖర్ గ్రామ ప్రజల తరపున ఫిర్యాదు చేస్తూ అక్రమ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని కోరారు. గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 394, 395, 396, 397లో ఒక వ్యక్తి కొత్తగా బియ్యం మిల్లు నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు.నిర్మాణం జరుగుతున్న స్థలం గుండ్లకుంట చెరువు పూర్తి నిల్వ స్థాయి ప్రాంతం, బఫర్ జోన్ పరిధిలోకి వస్తుందని, ఇది చట్టపరంగా రక్షిత ప్రాంతమని పేర్కొన్నారు. అయినప్పటికీ సంబంధిత చట్టాలను పట్టించుకోకుండా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని ఆరోపించారు. అదనంగా ప్రభుత్వ భూమిలో అక్రమంగా రహదారి నిర్మాణం కూడా జరుగుతోందని తెలిపారు.ఈ చర్యలు వాల్టా చట్టం, మహానగర అభివృద్ధి సంస్థ చట్టం, తడిబీడుల సంరక్షణ నియమాలు, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 133, సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు విరుద్ధమని ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే స్పందించి అక్రమ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు అధికారులను కోరారు.

# ప్రజావాణి అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

**పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను అర్హత మేరకు త్వరితగతిన పరిష్కరించాలి**
**జిల్లా అధికారుల క్షేత్రస్థాయి పర్యటనలలో పాల్గొనాలి**
**చిత్తశుద్ధితో ప్రభుత్వ పథకాలు ప్రజలకు**
**అత్యంత చేరవు చేయాలి.**
**ప్రజావాణిలో 80 దరఖాస్తులు స్వీకరణ**
**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**



మెదక్ బ్యూరో : నగర నిజం :09 మార్చి–2026ప్రజావాణి అర్జీల పై ప్రత్యేక శ్రద్ధ అవసరమని పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి హాలులో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 80 వినతుల స్వీకరించారు. గతవారం ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు తీసుకున్న చర్యలపై శాఖల వారీగా అడిగి తెలుసుకున్నారు స్వీకరించిన ఆర్జీలకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని, క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను వెంటనే పరిశీలించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. అనంతరం అధికారులతో ప్రజావాణి అర్జీలపై, అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులందరూ క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించాలని, అభివృద్ధి పథకాలపై స్పష్టమైన నివేదికలు అందజేయాలని ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యాన్ని సహించమని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. శాఖల వారీగా పనితీరు మరింత మెరుగుపడే దిశగా పటిష్ట కార్యచరణ ద్వారా ముందుకు పోతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలందరూ ప్రతి రంగంలో ముందుండాలి

**బిఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు, మాజీ కౌన్సిలర్ సంగీత అజయ్ సింగ్ ఠాగూర్ని సన్మానించిన గాంధీనగర్ వార్డ్ ప్రజలు**



నగర నిజం తాండూర్ :అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సోమవారం బిఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు, మాజీ కౌన్సిలర్ సంగీత అజయ్ సింగ్ ఠాగూర్ ని గాంధీనగర్ వార్డ్ ప్రజలు ఘనంగా సన్మానించారు. ఆమె చేసిన సేవలను మహిళలకు స్ఫూర్తిదాయకంగా ఉండి.. మహిళలకు ఆమె మార్గదర్శకురాలుగా, చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ గుర్తింపుగా గాంధీనగర్ మహిళలు సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మహిళలందరూ ప్రతి రంగంలో ముందుండాలని.. ధైర్యంగా సమాజంలో జరిగే అన్యాయాలను ఎదుర్కోవాలని సూచించారు. పర్యావరణాన్ని కాపాడడానికి చెట్లను పెంచాలని.. అందరికి పూల తొట్లను బహూకరించారు.

# కాప్రా డివిజన్‌లో నూతన రోడ్డు పనులకు శంకుస్థాపన




హైదరాబాద్, మార్చి 9 (నగర నిజం) ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో కాప్రా డివిజన్‌లో నూతన రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. స్థానిక ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ పనులను ప్రారంభించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రహదారులు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, కాంగ్రెస్ మహిళా నాయకురాలు వీరబోయిన రజితతో పాటు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# టెలిఫోన్ కాలనీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



అబ్దుల్లాపూర్ మెట్: మార్చి 09 (నగర నిజం) : అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధి లోని మునగనూరు గ్రామం టెలిఫోన్ ఫోన్ కాలనీ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు కాలనీ ప్రెసిడెంట్ కే. సౌజన్య భారతి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మహిళలు, పిల్లలు సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళా మణులు రాంప్ వాక్ ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రెసిడెంట్ కే. సౌజన్య భారతి మాట్లాడుతూ.....స్త్రీ.. ప్రేమని అందించడంలో ఓ అమ్మ.స్త్రీ. అందంలో ఒక దేవతస్త్రీ. తెలివితేటల్లో ఓ మంత్రిస్త్రీ. ఆదరించడంలో ఓ బందువుస్త్రీ. ద్వేషించడం మొదలుపెడితే నిప్పుస్త్రీ. విజయానికి ఓ పర్వతంస్త్రీ. స్నేహం లో ఓ నమ్మకంస్త్రీ. దండించడంలో ఓ ఉపాధ్యాయురాలు ఎన్నో గొప్ప విషయాలు స్త్రీలో ఉన్న ఎవ్వరికీ అర్థం కాని ఓ దేవత స్వరూపిణిఅని, అన్నారు.ఈ కార్యక్రమం లో కోఆర్డినేషన్ కమిటీ గా శ్రీపాద మమత, తేజస్విని, శ్రీన, పుచ్చకాయల కృష్ణవేణి, జ్యోతి పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం రద్దు ప్రయత్నాలపై కాంగ్రెస్ ఉద్యమం



నారాయణరావుపేట, 9 మార్చి (నగర నిజం) : కేంద్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయాలనే ప్రయత్నాలు చేస్తోందని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్థాయి సమావేశాలు నిర్వహించారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డి నేతృత్వంలో నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవిపల్లి, కోదండరావుపల్లి, బంజారుపల్లి, ఇబ్రహీంపూర్, మాటెంట్ల, శేకరంపేట గ్రామాల్లో ఉపాధి హామీ కార్మికులతో విధానసభ స్థాయి సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన తూంకుంట ఆంక్ష రెడ్డి కేంద్రంలో పరిపాలిస్తున్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తోందని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ఉన్న మహాత్మా గాంధీ పేరును తొలగించాలనే దురుద్దేశంతో పేరు మార్పు ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. కేంద్రం ఇప్పటివరకు అందిస్తున్న నిధులను తగ్గిస్తూ పథక భారం రాష్ట్రాలపై మోపే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. కేంద్రం 60 శాతం, రాష్ట్రాలు 40 శాతం నిధులు భరించాలనే విధానంతో పథకాన్ని బలహీనపరచాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలు, కార్మికులకు ఉపాధి కల్పించేందుకు యూపీఏ ప్రభుత్వం కామన్ మినిమం కార్యక్రమం భాగంగా ఈ పథకాన్ని ప్రారంభించిందని గుర్తు చేశారు. దేశంలో పేదలు, గిరిజనులు ఉపాధి లేక వలస వెళ్లే పరిస్థితులు ఉన్న నేపథ్యంలో ఈ పథకం ఎంతో కీలకమని పేర్కొన్నారు. అలాంటి పథకాన్ని పూర్తిగా రద్దు చేయాలనే కుటిల ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలపై గ్రామాల్లో ఉపాధి కార్మికులు, రైతులతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని కాపాడేందుకు రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత విస్తరించనున్నట్లు ప్రకటించారు.

# పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరి చేరవు



మెదక్, 09 మార్చి (నగర నిజం) : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే అనేక రకాల వ్యాధులు దరి చేరవని జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి తెలిపారు. విద్యుత్ పరికరాల వ్యర్థాలు పర్యావరణానికి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మెదక్ జిల్లా కేంద్రంలోని రవాణా శాఖ కార్యాలయం ఆవరణలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్యాలయ పరిసరాలను శుభ్రపరిచి పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చారు.99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నేపథ్యంలో కార్యాలయాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. కార్యాలయ ఆవరణను పరిశుభ్రంగా తీర్చిదిద్దడం తో పాటు భవిష్యత్‌లో చేపట్టాల్సిన పరిశుభ్రత చర్యలపై సిబ్బందికి సూచనలు, సలహాలు అందించారు.పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ముఖ్యంగా విద్యుత్ పరికరాల వ్యర్థాలను నిర్లక్ష్యంగా పారేయకుండా సరైన విధానంలో నిర్వహించాలని సిబ్బందికి అవగాహన కల్పించారు. పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు.

# సంగారెడ్డిలో మార్చి 13న జాబ్ మేళా 800కు పైగా ఉద్యోగ అవకాశాలు




మెదక్ బ్యూరో : నగర నిజం: సంగారెడ్డి, మార్చి 09:తెలంగాణ రాష్ట్ర డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ (ఙజుజు) ఆధ్వర్యంలో ప్రముఖ సంస్థ మహీంద్రా మహీంద్రా ట్రాక్టర్ తయారీ యూనిట్, జహీరాబాద్ లో ఉద్యోగాల భర్తీ కోసం ప్రత్యేక జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తుల్జా నాయక్ తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మార్చి 13, 2026 (శుక్రవారం) ఉదయం 09.00 గంటలకు సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, హనుమాన్ నగర్, ఇస్మాయిల్ ఖాన్‌పేట్ లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ జాబ్ మేళా ద్వారా 800కు పైగా ఖాళీలను ట్రెయినీ మరియు అప్రెంటిస్ పోస్టుల ద్వారా భర్తీ చేయనున్నారని వెల్లడించారు. ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు.అర్హత కలిగిన యువత తమ విద్యా ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు,బయోడేటా,ఇతర అవసరమైన ధ్రువ పత్రాలతో జాబ్ మేళాకు హాజరై ఉద్యోగ అవకాశాన్ని పొందాలని ఆయన కోరారు.

# మనోహరాబాద్‌లో భక్తి పారవశ్యంతో ఘనంగా మల్లికార్జున స్వామి జాతర

**యాదవ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు**

**భారీగా తరలివచ్చిన భక్తజనం**

**బోనమెత్తిన యాదవ మహిళలు**

**నేత్రానందబరితంగావు రంగాలు, అగ్నిగుండాలు**







మనోహరాబాద్, మార్చి 9 మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం దండుపల్లి శివారులో వెలసిన శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు మనోహరాబాద్ యాదవ సంఘం ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక ఉత్సాహంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల రాకపోకలతో కిటకిటలాడింది. చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా దూర ప్రాంతాల నుండి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.జాతర సందర్భంగా ఆలయంలో వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా అగ్ని గుండం, హోమ గుండం నిర్వహించి పఠం గీసి స్వామివారికి విశేష పూజలు చేశారు. ఈ కార్యక్రమాలు భక్తులలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపగా, ఆలయ ప్రాంగణం అంతా జయజయధ్వానాలతో మార్మోగింది.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అగ్ని గుండంలో నడుస్తూ తమ మొక్కులు తీర్చుకున్నారు. యాదవుల సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించిన ఈ వేడుకలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచాయి. జాతర సందర్భంగా గ్రామం మొత్తం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. భక్తులు స్వామివారికి పాలు, కొబ్బరికాయలు సమర్పించి తమ కుటుంబాల క్షేమం కోసం ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మల్లికార్జున స్వామి జాతర ప్రాంత ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని, భక్తుల విశ్వాసం మరియు సంప్రదాయాలు ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకల ద్వారా నిలబెట్టబడుతున్నాయని అన్నారు.అనంతరం యాదవ కుల సంప్రదాయం ప్రకారం మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, సుధాకర్ రెడ్డి, విఠల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డిలను సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మనోహరాబాద్ సర్పంచ్ చీర్ల భాస్కర్ యాదవ్ పూలదండలు వేసి, ఎర్ర కండువా, గొంగడి కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మల్లికార్జున స్వామి జాతరను మరింత వైభవంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.జాతర సందర్భంగా భక్తులకు అన్నదానం కార్యక్రమం కూడా ఏర్పాటు చేసి వేలాది మందికి ప్రసాదం అందజేశారు. ఆలయ ప్రాంగణంలో భక్తి గీతాలు, హారతులు, వేద మంత్రోచ్చారణల మధ్య ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. చిన్న పెద్ద అనే తేడా లేకుండా భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు పెద్దగోళ్ళ సాయి యాదవ్, ఐలయ యాదవ్, శంకర్ యాదవ్, రవి యాదవ్, సోములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు భారీగా పాల్గొని జాతరను విజయవంతం చేశారు.మల్లికార్జున స్వామి జాతర సందర్భంగా గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. భక్తులు స్వామివారి ఆశీస్సులు తీసుకుని ఆనందభరిత హృదయాలతో తమ ఇళ్లకు తిరిగి వెళ్లారు.

# -పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టిని సారించండి - కలెక్టర్ నారాయణ రెడ్డి

**శంషాబాద్ లో ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళికలో పాల్గొన్న కలెక్టర్ నారాయణరెడ్డి**

**పెండింగ్ ఫైళ్లను సత్వరమే పూర్తి చేయాలని అధికార యంత్రాంగానికి కలెక్టర్ ఆదేశం**

**బస్తీ దవాఖానా ను సందర్శించి రోగులతో ముచ్చటించిన కలెక్టర్ నారాయణరెడ్డి**







రాజేంద్రనగర్, మార్చి 9(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలతోపాటు కార్పొరేషన్లలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టిని సారించాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. మరోవైపు జిల్లాలో వివిధ సమస్యలకు సంబంధించి పేరుకుపోయిన పెండింగ్ ఫైళ్లను తక్షణమే క్లియర్ చేయాలని ఆయన అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే సిబ్బందిపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి సోమవారం నాడు శంషాబాద్ లో పర్యటించారు. ఈ మేరకు శంషాబాద్ లో ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలు చేస్తున్న తీరును గూర్చి శంషాబాద్ జోనల్ కమీషనర్ చంద్రకళ, డిప్యూటీ కమీషనర్ సుమన్ రావు ను ఆరా తీశారు కలెక్టర్ నారాయణరెడ్డి. ఇందులో భాగంగా బస్తీ దవాఖానా ను సందర్శించిన కలెక్టర్ నారాయణరెడ్డి.... బస్తీ దవాఖానాలో రోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మాట్లాడిన కలెక్టర్ నారాయణరెడ్డి.... రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని చెప్పారు. క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆదేశించారు. గ్రామస్థాయి నుండి మొదలుకొని జిల్లా స్థాయి వరకు క్షేత్రస్థాయిలో 99 రోజుల పాటు కార్యచరణను అమలు చేయాలని ఆదేశించారు. ప్రధానంగా పారిశుధ్యం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించిన కలెక్టర్ నారాయణరెడ్డి..... పారిశుధ్యం విషయంలో బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తప్పవని తీవ్రంగా హెచ్చరించారు. గ్రామాలు, మండల కేంద్రాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన మరమ్మత్తులు సత్వరమే పూర్తి చేయాలని ఆయన అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. నిర్లక్ష్యానికి తావు లేకుండా గ్రామాల్లో రోజువారిగా సేకరించిన తడి, పొడి చెత్తను సెగ్రికేషన్ కేంద్రాలకు తరలించాలని కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో మురుగునీరు నిల్వలు లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించిన కలెక్టర్.... దోమల బెడద నివారణ కోసం చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ లో ఉన్న ఫైళ్లను సత్వరమే క్లియర్ చేయాలని కలెక్టర్ నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. మరోవైపు బస్తీ దవాఖానాను సందర్శించిన కలెక్టర్ నారాయణరెడ్డి.... రోగులకు అందుతున్న వైద్య సేవలు గూర్చి ఆరా తీశారు. ప్రధానంగా రక్త పరీక్షల నిర్వహణకు సంబంధించి ఎప్పటికప్పుడు జాగ్రత్తగా రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆయన వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని ఆదేశించారు. జూన్ 12వ తేదీ వరకు ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించాలని కలెక్టర్ నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ జోనల్ కమీషనర్ చంద్రకళ, డిప్యూటీ కమీషనర్ సుమన్ రావు, వైద్య ఆరోగ్యశాఖ అధికారి లలితాదేవి తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.